
లింగాలఘనపురం : బండ్లగూడెంలో మహిళకు బొట్టుపెట్టి సభకు రావాలని కోరుతున్న మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి


లింగాలఘనపురం : బీఆర్‌ఎస్ జెండా గద్దెలకు రంగులు వేస్తున్న కార్యకర్తలు


లింగాలఘనపురం : మందోనిగూడెంలో రజతోత్సవ సభ గురించి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు.


దేవరుప్పుల : కడవెండిలో బీఆర్‌ఎస్ నాయకుడికి బొట్టు పెడుతున్న మహిళ

# దారులన్నీ ఎల్కతుర్తికే..

- చేతిలో గులాబీజెండాతో రజతోత్సవానికి కదులుతున్న క్యాడర్
- బీఆర్‌ఎస్ పండుగకు జిల్లా నుంచి వేలాదిగా జనం
- మూడు నియోజకవర్గాల నుంచి ప్రత్యేక ఏర్పాట్లు చేసిన నేతలు
- ఇప్పటికే అన్ని మండలాల్లో సభలు, సన్నాహక సమావేశాలు
- సభ విజయవంతానికి ఎమ్మెల్యే పల్లా, ఎర్రబెల్లి, డాక్టర్ రాజయ్య కృషి



జనగామ రూరల్ : పెంబర్తిలో ఎమ్మెల్యే పల్లా కటౌట్ వద్ద బీఆర్‌ఎస్ నాయకులు


జనగామ రూరల్ : కార్యకర్తలకు కండువాలు అందజేస్తున్న బండ రాములు

జనగామ, ఏప్రిల్ 26 (నమస్తే తెలంగాణ)/జనగామ రూరల్/బచ్చన్నపేట/లింగాలఘనపురం/ దేవరుప్పుల/ కొడకండ్ల/ చిల్పూర్: గులాబీ సైనికులు రెండునెలలుగా ఎదురుచూస్తున్న రోజు రానే వచ్చింది. ఒక చేతిలో గులాబీ జెండా.. మరో చేతిలో చద్దిమూట పట్టుకొని చీమల దండులా ఉమ్మడి వరంగల్ జిల్లా ఎల్కతుర్తికి కదిలి, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటేందుకు జనగామ జిల్లా గులాబీ శ్రేణులు సిద్ధమయ్యాయి. ఊరు, వాడ, పల్లె, పట్నం, తండా ఎక్కడ చూసినా.. ఏ నోట విన్నా కేసీఆర్ సభపై మాట ముచ్చట వినిపిస్తున్నది. 'సారే రావాలంటున్నయి.. తెలంగాణ పల్లెలల్లా.. కేసీఆరే కావాలంటున్నవి తెలంగాణ జిల్లాలల్లా' అనే పాట ఊరూరా మార్మోగుతోంది. జిల్లాలోని జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల నుంచి వేలాది మంది ప్రజలు, పార్టీ క్యాడర్‌ను తరలించేందుకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య బస్సులు, కార్లు, ఇతర వాహనాలతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎండ తీవ్రత ఉన్నందున రక్షణ కోసం గొడుగులు, చల్లటి నీటి కోసం కూలింగ్ క్యాన్లు, భోజనం, పులిహోర, టిఫిన్ వంటివి సమకూరుస్తున్నారు. క్రమపద్ధతిలో సభా స్థలికి చేరుకునేందుకు, వాహనాలను పార్కింగ్ చేసేందుకు రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేశారు. బీఆర్‌ఎస్ పుట్టిన రోజు వేడుకలను గ్రామగ్రామాన పండుగ వాతావరణంలో జరుపుకునేందుకు అన్ని గ్రామాల్లో పార్టీ దిమ్మెలను నిర్మించి, జెండాలను ఆవిష్కరించి, సభకు బయలుదేరేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రజత్సోతవ సభ విజయవంతానికి జిల్లాకు చెందిన పార్టీ ముఖ్యనేతలందరూ విశేష కృషి చేశారు. నియోజకవర్గాలు, మండలాల్లో విస్తృతంగా పర్యటించి, కార్యకర్తలు, ముఖ్యనేతలతో సన్నాహక సమావేశాలు నిర్వహించి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఉద్యమ ఘట్టాలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల వటి ఎన్నో అంశాలను రజతోత్సవం సందర్భంగా గ్రామగ్రామాన వాల్ పోస్టర్లు, ప్రచార రథాలతో విస్తృతంగా ప్రచారం చేసి పార్టీ శ్రేణుల్లో జోష్ నింపారు. జనగామ మండలం పెంబర్తిలో రజతోత్సవానికి బయలుదేరుతున్న కార్యకర్తలకు కురుమ సంఘం జిల్లా నాయకుడు, బీఆర్‌ఎస్ మండల నాయకుడు బండ రాములు 150 కండువాలను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, గ్రామ అధ్యక్షుడు చినబోయిన నర్సయ్య, నాయకులు పాశం రాజిరెడ్డి, బండ్రు సత్తయ్య, బాలకృష్ణ, జహీర్, రాజు, రజాక్, సంపత్, శ్రవన్, మల్లేశం, బబ్లు, రవి, ఎల్లయ్య, ప్రేమ్ సాగర్, శ్రీను, సుధాకర్ పాల్గొన్నారు. బచ్చన్నపేట మండలంలోని పల్లెల్లో జెండా గద్దెలకు గులాబీ రంగులు వేసి, ప్రధాన రహదారుల వెంట తోరణాలు కడుతున్నారు. రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సభకు జనాన్ని తరలించే పనిలో నిమగ్నమయ్యారు. లింగాలఘనపురంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ మహిళా కార్యకర్తలతో గృహిణిలకు బొట్టు పెట్టి మరీ సభకు రావాలని కోరుతున్నారు. రజతోత్సవ పోస్టర్లను చూస్తూ వృద్ధులు మొక్కుతుండగా, చిన్నారులు పోస్టర్లలో ఉన్న కేసీఆర్ ఫొటోకు ముద్దులు పెడుతున్నారు. లింగాలఘనపురం మండలంలో బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, కురమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సేవెల్లి సంపత్, మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీ చౌదరపెల్లి శేఖర్, మాజీ మండల అధ్యక్షుడు ఏదునూరి వీరన్న, దుంబాల భాస్కర్ రెడ్డి, నాయకులు గండి యాదగిరి, ఉడుగుల భాగ్యలక్ష్మి, కరుణాకర్, సోంరెడ్డి, డాక్టర్ సుధీర్ ప్రచారం నిర్వహించారు. దేవరుప్పుల మండలంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. కడవెండిలో బీఆర్‌ఎస్ కార్యకర్తలకు మహిళలు బొట్టు పెట్టి సభకు తరలిరావాలని కోరారు. కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లిలో రజతోత్సవ సభకు తరలిరావాలని పార్టీ గ్రామ అధ్యక్షుడు కాటూరి కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి కైరోజు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మొలుగూరి కొమురయ్య, పుస్కూరి సంపత్ రావు, గుండెబోయిన ఉప్పలయ్య, గుండెబోయిన కిష్టయ్య, దుస్స యాదగిరి, బెల్లంకొండ యాదగిరి, ఆకారపు ప్రవీణ్, ఉప్పలయ్య, సోమయ్య, మధు,, సంజీవ, సోమన్న, పాల్గొన్నారు. చిల్పూరు మండల కేంద్రంలోని గ్రామాల్లో పార్టీ మండల ఇన్‌చార్జ్ మాలోత్ రమేశ్‌నాయక్, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు నారగోని రవిచంద్ర ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. గ్రామ అధ్యక్షులతో పాటు మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల నాయకులతో గడపగడపకూ వెళ్లి సభను విజయవతం చేయాలని కోరారు. కార్యక్రమంలో చిల్పూరు రైతు బంధు సమితి మండల మాజీ కోఆర్డినేటర్ జనగామ యాదగిరి, తాళ్లపల్లి జగన్నాథం, మాజీ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, తోకల దివాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు బత్తుల రాజన్‌బాబు, రంగు హరీశ్, చిల్పూరు దేవస్థానం మాజీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు గుంటి భీములు, ఎండీ యాకూబ్‌పాషా, గాలి ప్రవీణ్, రచ్చ రవీందర్, వెంకన్న, నాయకులు మామిడాల సంపత్‌రెడ్డి, శాగ వెంకటేశ్వర్లు, మోటం రాములు, మోటం రాజు, ఎడ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.


దేవరుప్పుల : చౌడూరులో పోస్టర్‌ను అంటిస్తున్న బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అరుణ్


దేవరుప్పుల : కాశవాడలో కేసీఆర్ సభకు వస్తామంటూ గుమికూడిన ప్రజలు


కొడకండ్ల : ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న లక్ష్మక్కపల్లి గ్రామస్తులు


చిల్పూరు : చిన్నపెండ్యాలలో నాయకులతో మాట్లాడుతున్న రమేశ్ నాయక్

## ముత్యం చెరువు భూమిపై ఆర్డీవోకు లేఖ

దేవరుప్పుల, ఏప్రిల్ 26 : చినమడూరు రెవెన్యూ పరధిలోని అప్పిరెడ్డిపల్లి ముత్యం చెరువు దురాక్రమణపై రైతులు ఫిర్యాదు చేయగా తగు సమాచారంతో ఆర్డీవోకు నివేదిక సమర్పించినట్లు తహసీల్దార్ ఆండాళు తెలిపారు. సమస్య పరిష్కారానికి జిల్లా ల్యాండ్ సర్వే ఏడీతో రీ సర్వే చేయించాలని సూచించినట్లు పేర్కొన్నారు. కాగా, చెరువు శిఖాన్ని స్వయంగా తహసీల్దార్ పరిశీలించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుందుకు కృషి చేస్తానని తెలిపారు.

## 29న జనగామలో జాబ్ మేళా

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 26 : జనగామ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ సెక్టార్‌లో ఉద్యోగాలు కల్పించడానికి ఈ నెల 29న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి పీ సాహితి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ కంపెనీలో రిలేషన్‌షిప్ ఆఫీసర్స్ పోస్టులకు కలెక్టరేట్‌లోని ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు ఇంటర్వ్యూలు ఉంటాయని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు. వివరాలకు 7995430401 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## హత్య కేసులో నిందితుడి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ గట్ల మహేందర్‌రెడ్డి

పాలకుర్తి, ఏప్రిల్ 26: హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వివరాలను వెల్లడించారు. కొడకండ్ల మండలం రేగుల తండాకు చెందిన గుగులోత్ జయరాం ఇంటి ఆవరణలో గుగులోత్ శ్రీనివాస్ ఎడ్లను కట్టేస్తుండడంతో పలుమార్లు గొడవ జరిగింది. దీంతో శ్రీనివాస్‌పై జయరాం కక్ష పెంచుకోని మద్యం మత్తులో ఈ నెల 20న రాత్రి తన ఆటోలో హనుమకొండ నుంచి రేగుల తండాకు వచ్చి శ్రీనివాస్‌ను కత్తితో పొడిచాడు. దీంతో శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం ఆటోలో జయరాం పారిపోయాడు. మృతుడి కుమారుడు గుగులోత్ వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోలీసులు దర్యాప్తు చేపట్టారు. జయరాం ఆటోను పెద్ద వంగర మండలం గంట్లకుంటలో, కత్తిని రేగుల తండా శివారులో, నిందితుడు జయరాంను నారబోయిన గూడెం శివారులో ఆదుపులోకి తీసుకున్నారు. నిందితుడు నేరం ఒప్పుకోవడంతో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. కాగా, నిందితుడు జయరాంపై గతంలో కూడా రెండు హత్యాయత్నం కేసులు నమోదయ్యాయని, సీపీ ఆదేశాల మేరకు పీడీ యాక్ట్ నమోదు చేస్తామని చెప్పారు. హత్యకేసును ఛేదించిన ఎస్సై చింతరాజు, సిబ్బందిని సీపీ సన్‌ప్రీత్ సింగ్, జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ అంబటి నర్సయ్య అభినందించారు.

## గర్ల్స్ హాస్టల్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్


హాస్టల్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

లింగాలఘనపురం, ఏప్రిల్ 26 : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్‌ను అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ శనివారం సందర్శించారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణిలో లింగాలఘనపురానికి చెందిన యువకులు గర్ల్స్ హాస్టల్‌లోని సమస్యలపై వినతిపత్రం సమర్పించిన నేపథ్యంలో అదనపు కలెక్టర్ పరిశీలించారు. అలాగే, లింగాలఘనపురం ప్రైమరీ స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను తీర్చేందుకు కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో యువకులు ఏదునూరి వీరన్న, బిట్ల శ్రీనివాస్, కుంటి రాంచందర్, కేలపు లక్ష్మీనారాయణ, చెన్నూరి మల్లేశం, రాగల్ల ఉపేందర్, కొడితాల క్రాంతికుమార్, ఏదనూరి నాగరాజు, తూడి వెంకటేశ్, గట్టగల్ల సంజీవ, ఎడ్ల వసంత్‌కుమార్ పాల్గొన్నారు.

## రాపాక శ్రీశైలానికి డాక్టరేట్

దేవరుప్పుల, ఏప్రిల్ 26 : సింగరాజుపల్లికి చెందిన సామాజిక కార్యకర్త రాపాక శ్రీశైలానికి నాటా యూఎస్‌ఏ హెచ్‌ఎస్సీ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. హైదరాబాద్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రొఫెసర్లు ఆనంద్, ప్రసాద్ చేతుల మీదుగా శ్రీశైలం డాక్టరేట్‌ను అందుకున్నారు. అనియత విద్య, మహిళా సాధికారిత దిశలో చేసిన కృషికి గుర్తింపుగా డాక్టరేట్ ప్రదానం చేసినట్లు శ్రీశైలం తెలిపారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సమ్మర్ స్పెషల్ ఆఫర్
★ శ్రీశైలి బ్యూటి పార్లర్ Only అడ్మిషన్ ఫీ 2,000/- with సర్టిఫికెట్ ఫ్రీ, బ్యూటీషన్, మగ్గం వర్క్ కోర్స్ నేర్పించబడును. వెంటనే సంప్ర: Call Me: 9989060668.
NTW-15698

CHANGE OF NAME
I, SHANTHIKIRAN M Employed as PGT in English at TGMS, Narmetta, Jangaon District, T.G, India. I Have changed my Name From SHANTHIKIRAN MAMINDLAPALLY to SHANTHIKIRAN M for all purposes.

WANTED
jobs Apply Now!
★MS Office & Multimedia Teaching చేయుటకు Trainer (Full Time / Part Time) కావలెను. Monthly Salary Rs. 15,000/-. Vidyarthi Computers. Cell: 6309013619
NTW-6586

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-337056

CHANGE OF NAME
★I, the undersigned LAVANYA BODIGE W/o KUMAR R/o H.No. 1-9-970, Postal Colony, Adalath, Hanamkonda, Hanumakonda Dist.-506001, T.G., India. Has changed my name from VEDLAKOND SANGEETHA (Old Name) to LAVANYA BODIGE (New Name) for all purposes.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

## పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 26 : స్టేషన్ ఘన్‌పూర్ మండలం శివునిపల్లి పంచాయతీ కార్యదర్శి(గ్రేడ్ 3) శ్రీకాంత్ నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు విచారణలో తేలడంతో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశాల మేరకు అతడిని సస్పెండ్ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి ఎన్ స్వరూప శనివారం తెలిపారు. శివునిపల్లి పంచాయతీ బ్యాంకు ఖాతా నుంచి కార్యదర్శి శ్రీకాంత్ సుమారు రూ.18.79 లక్షలు తన సొంత ఖాతాలో జమ చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఆస్తి పన్నులు, పన్నేతర వసూళ్లు సొంతానికి వాడుకోవడం, బిల్లులు సరిగా నిర్వహించలేదని కే ఉమారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్టేషన్ ఘన్‌పూర్ డివిజనల్ పంచాయతీ అధికారి విచారణ జరిపి, ఇచ్చిన నివేదిక ఆధారంగా శ్రీకాంత్‌ను సస్పెండ్ చేసినట్లు వివరించారు.

## ఆదర్శ రైతు దామోదర్‌రెడ్డి మృతి



దేవరుప్పుల, ఎప్రిల్ 26: దేవరుప్పులకు చెందిన పాల ఉత్పత్తిదారుల సంఘం మాజీ చైర్మన్, ఆదర్శ రైతు ఈదునూరి దామోదర్‌రెడ్డి(85) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. కొంత కాలంగా అనారోగ్యంతో ఇంట్లోనే ఉంటున్న ఆయన ఇంట్లోనే తుదిశ్వాస విడిచారు. ఇతడికి భార్య భారతమ్మ ఉన్నారు. దామోదర్‌రెడ్డి మృతిపై రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఈదునూరి రాంచంద్రారెడ్డి, మర్రి మాధవరెడ్డి, నడదె యాదవరెడ్డి, బూత్కూరు అశోక్‌రెడ్డితో పాటు పలువురు గ్రామస్తులు సంతాపం తెలిపారు.


మెల్బోర్న్‌లో నివాళులర్పిస్తున్న తెలుగువారు

## పహల్గాం మృతులకు నివాళి

జనగామ, ఏప్రిల్ 26 (నమస్తే తెలంగాణ) : కశ్మీర్ పహల్గాంలో తీవ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ ఆస్ట్రేలియా ఫెడరేషన్ స్క్వేర్‌లో భారతీయులు మువ్వన్నెల పతాకంతో శనివారం అమరులకు నివాళులర్పించారు. పర్యాటకులపై తీవ్రవాదుల దాడిని తీవ్రంగా పరిగణించాలని, మరోసారి ఇలాంటి ఘటనలు పురావృతం కాకుండా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మెల్బోర్న్ తెలుగు సంఘం ప్రతినిధి, జనగామకు చెందిన చింతల శ్రీనివాస్, శివకుమార్, గురుప్రీత్ వర్మ, శ్రీదుర్గా టెంపుల్ అసోసియేషన్ కార్యదర్శి ప్రదీప్ శర్మ, జోషి, హర్‌ప్రీత్ సింగ్ పాల్గొన్నారు.

## వారం రోజులైనా వడ్ల పైసలు రాలే..

### కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల అరిగోస


దర్దేపల్లి కొనుగోలు కేంద్రంలోని ధాన్యం

పాలకుర్తి, ఏప్రిల్ 26 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కాంటాలై వారం రోజులైంది.. అయినా అన్నదాతలకు మాత్రం అర పైస పడలేదు. కాంటాలైన 48 గంటల్లోపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావాల్సి ఉంది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కాంటాలైన రెండు రోజుల్లోనే ఖాతాల్లో డబ్బులు పడేవని అన్నదాతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రం వడ్లు కాంటాలై పది రోజులు గడుస్తున్నా డబ్బులు మాత్రం పడడం లేదని వాపోతున్నారు. పాలకుర్తి మండలంలో ఎఫ్‌ఎస్‌సీఎస్, పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. పాలకుర్తి ఎఫ్‌ఎస్‌సీఎస్ బ్యాంక్ పరిధిలోని గ్రామాల్లో సుమారు 50వేల బస్తాలను రైస్ మిల్లులకు తరలించారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో సుమారు 40వేల బస్తాలు, ఐకేపీ ఆధ్వర్యంలో సుమారు 45వేల బస్తాలను తరలించారు. సిబ్బంది సైతం రైతుల వివరాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేశారు. అయినా డబ్బులు మాత్రం పడడం లేదని అధికారి తెలిపారు. వెంటనే డబ్బులు వేయాలని రైతులు కోరుతున్నారు.

## గుడి రోడ్డు కబ్జా చేసిన కాంగ్రెస్ నాయకుడు

### తహసీల్దార్‌కు బాధితుల ఫిర్యాదు

పాలకుర్తి, ఏప్రిల్ 26 : మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి గుడి రోడ్డును మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు వీరమనేని యాకాంతారావు కబ్జా చేశాడని గ్రామస్తులు ఘడపురం ప్రణయ్ కుమార్, ఏ నాగరాజు, శంకర్ ఆరోపించారు. ఈ మేరకు శనివారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తిలోని సర్వే నెంబర్ 538లో ఇనాం భూమిని తమ పూర్వీకులకు ప్రభుత్వం ఇచ్చిందన్నారు. దీంతో తమ తండ్రి సోమనర్సయ్య ఇనాం భూమిలో నాగమయ్య గుడి నిర్మించి, రోడ్డును వేసి విద్యుత్ స్తంభాలను కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అయితే, ఈ రోడ్డు భూమిపై పాలకుర్తి మాజీ సర్పంచ్ యాకాంతారావు కన్నేసి, కబ్జా చేశాడని ఆరోపించారు. ఈ విషయంపై తహసీల్దార్‌తోపాటు కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.


మాట్లాడుతున్న డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు

## రజతోత్సవ సభకు కార్మికులు కదం తొక్కాలి

స్టేషన్ ఘన్‌పూర్, ఎప్రిల్ 26 : ఎల్కతుర్తిలో జరుగనున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ మహాసభకు డ్రైవర్లు కదం తొక్కి రావాలని తెలంగాణ సేవా టాక్సీ ఆల్ డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రమేశ్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి ప్రధాత, మాజీ సీఎం కేసీఆర్ లక్షలాది జనం మధ్య నిర్వహించనున్న సభకు ప్రతి డ్రైవర్ తమ వాహనంలో జనాన్ని తీసుకుని రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పులి శ్రీనివాస్ రంగు హరీశ్, రజినీకుమార్, సంజీవ, రవి పాల్గొన్నారు.

**మండలం నుంచి మూడు వేల మంది**

బీఆర్‌ఎస్ రజతోత్సవ మహాసభకు మండలం నుంచి మూడు వేల మందిని తరలిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్ తెలిపారు. శనివారం మాజీ సర్పంచ్ తాటికొండ సురేశ్ కుమార్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. మహాసభకు మండలం నుంచి పది ఆర్టీసీ బస్సులు, 80 ఆటోలు, 27 మినీ డీసీఎంలు, 26 డీసీఎంలు, 22 క్రూజర్లతో పాటు పలు వాహనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సభకు బీఆర్‌ఎస్ అభిమానులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం కావొద్దు

### కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా


జనగామ రూరల్ : శామీర్‌పేటలో ధాన్యం తేమశాతం పరిశీలిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ రూరల్, ఏప్రిల్ 27 : ధాన్యం కొనుగోలులో ఆలస్యం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం మండలంలోని శామీర్‌పేట, వడ్లకొండ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు. దళారుల చేతిలో మోసపోవద్దని సూచించారు. కొనుగోలు చేసిన వివరాలను వెంటనే ఓపీఎంఎస్‌లో నమోదు చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఆర్డీవో గోపిరామ్, తహసీల్దార్ హుస్సేన్, ఏపీవో కవిత, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**'భూ భారతి' సమగ్ర చట్టం**

జనగామ చౌరస్తా : 'భూ భారతి' సమగ్ర చట్టమని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గాయత్రి గార్డెన్‌లో భూ భారతి-ఆర్‌వోఆర్ చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్, విశిష్ట అతిథిగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో తహసీల్దార్, ఆర్డీవోల వద్దనే భూ సమస్య పరిష్కారమవుతుందన్నారు. మే నెలాఖరులోపు రెవెన్యూ అధికారులు జిల్లాలోని ప్రతి గ్రామానికి వెళ్లి భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ఆన్‌లైన్‌లో మాత్రమే కాకుండా ఆఫ్‌లైన్‌లో కూడా రెవెన్యూ రికార్డులను భద్రపరచనున్నట్లు తెలిపారు. అనంతరం భూ భారతి చట్టంపై ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. సదస్సులో ఆర్డీవో గోపీరామ్, తహసీల్దార్ హుస్సేన్, మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ పాల్గొన్నారు.

**ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పరిశీలన**

జనగామ పట్టణంలోని 14వ వార్డు పరిధిలో మున్సిపల్ అధికారులు చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లబ్దిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఉండాలన్నారు. జాబితాలో అర్హులకు మాత్రమే చోటు ఉండే విధంగా దరఖాస్తులను పరిశీలించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోషణలోపం లేని పిల్లలుగా తీర్చిదిద్దాలి

కొడకండ్ల/బచ్చన్నపేట/జఫర్‌గఢ్, ఏప్రిల్ 26 : అంగన్‌వాడీలో పిల్లలను పోషణలోపం లేకుండా తీర్చిదిద్దాలని మండల స్పెషల్ ఆఫీసర్ రవీందర్ అన్నారు. కొడకండ్ల ప్రాజెక్ట్ స్థాయిలో పోషణ పక్షం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం అక్షరాభ్యాసం, అన్నప్రాసన, గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. కార్యక్రమంలో కొడకండ్ల ఆయుర్వేద డాక్టర్ ప్రీతి, సీడీపీవో సత్యవతి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సోమయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సరళ, సావిత్రి, తహర బేగం, శ్రీదేవి, మల్లీశ్వరి, ఝాన్సీ రాణి, హబ్ శారద, పవిత్ర, అంగన్‌వాడీ టీచర్లు, హెచ్‌ఎం ప్రభాకర్, రవీందర్, మనోహర్ పాల్గొన్నారు. అలాగే, బచ్చన్నపేట మండలంలోని లింగంపల్లి సెక్టార్ పరిధి అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. టీచర్లు కమల, రాములమ్మ, ఏఎన్‌ఎంలు, ఆయాలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. అలాగే, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు. ఏఎన్‌ఎం జ్యోతి, ఆశ వర్కర్లు, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు. జఫర్‌గఢ్ మండలం హిమ్మత్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత హాజరై పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈసీసీఈ డే సందర్భంగా ప్రీ స్కూల్ చిన్నారులతో పాటలు, కథలు చెప్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎం శారద, టీ రాజమణి, సీహెచ్ విజయలక్ష్మి, ఎండీ జరీనా బేగం, ఆయాలు సాయమ్మ, వినోద, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.